ntnews.com

# దేవరకొండ
నియోజకవర్గం

ప్రజల మాట
ప్రగతి బాట

II

నమస్తే తెలంగాణ
గురువారం 9 నవంబర్ 2023



చందంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

## అభివృద్ధిని చూసి ఓటేయండి

- తండాలకు రూ.100కోట్లతో బీటీ రోడ్లు
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

చందంపేట, నవంబర్8: సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు, తండాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తమకళ్ల ముందే అభివృద్ధి జరిగిందని, నన్ను మరో సారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. బుధవారం మండలంలోని కోరుట్ల ముర్పునూతల, చందంపేట, అచ్చంపేటపట్టి, ముడుదండ్ల, పోల్యనాయక్‌తండా, గన్నెర్లపల్లి, పోలేపల్లి, గుంటిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి, కేతావత్ బీల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ చందంపేట మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు సుమారు రూ.100 కోట్లతో బీటీ రోడ్డు పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఒక కేసీఆర్‌గా భావించచి పార్టీ గెలుపునకు సైనికుల్లా కృషి చేయాలన్నారు. 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో అభివృద్ధి సాధ్యపడిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రలోభాలకు గురి కావొద్దని కోరారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని, కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం కుర్చీ ఆటే తప్ప అభివృద్ధి ఉండదని ఎద్దేవా చేశారు. 'మన ఊరు-మన బడి' కింద ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని కోరుట్ల, చందంపేట, ముడుదండ్ల గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు తిలకం దిద్ది స్వాగతం పలికారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్, పార్టీ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోక్యానాయక్, ఉపాధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, శంకర్‌నాయక్, అనంతగిరి సర్పంచ్ కవిత, అనురాధ, అలివేలు, మున్నయ్య యాదవ్, రాజు, లక్ష్మానాయక్, వీరారెడ్డి, శంకర్‌రావు, మోహన్‌కృష్ణ, ఎర్ర కృష్ణ, అభిషేక్‌నాయక్, కుమార్, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీధర్‌రావు, గోసుల శివ, శ్రీశైలం ఉన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- బీఆర్ఎస్ పాలనలో పచ్చగా మారిన పొలాలు
- వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తున్నది ఒక్క తెలంగాణయే



డిండిలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 8: రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో డిండి మండల కేంద్రానికి చెందిన 100 కుటుంబాలు, నిజాం నగర్ గ్రామానికి చెందిన మరో 50 కటుంబాలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. రైతులు ప్రైవేటు పెట్టుబడులకు వెళ్లకుండా రైతుబంధు అందించడంతో వారికి మేలు జరిగిందని తెలిపారు. రైతులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతు బీమా కింద రూ.5లక్షలు బాధిత కుటుంబానికి అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నియోజకవర్గంలో ఏడు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలో రైతులకు అందుతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో పేదలకు పెళ్లి భారం తగ్గిందని ఎమ్మెల్యే చెప్పారు. మూడో సారి ముఖ్యమంత్రి కాగానే రైతులకు రైతు బంధు రూ. 16వేలు, తెల్లరేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో మూడోసారి సీఎం అధికారంలోకి రావాలంటే కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యానాయక్, సర్పంచ్‌లు మేకల కాశన్న, నరేష్, ఎంపిటిసి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గెలమోని శ్రీను, గుర్రం రాములు, కలీం శ్రీనివాస్ గౌడ్‌సురేష్, ఉప సర్పంచ్ సైదులు, వెంకటయ్య ఉన్నారు.

### ఆశీర్వదించండి.. ప్రజా సేవ చేస్తా

మాల్ : తనకు మరోసారి ఆశీర్వదించి.. అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత ప్రజా సేవ చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఓటర్లను కోరారు. బుధవారం చింతపల్లి మండలంలోని వింజమూర్, కుర్మేడు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కాండువా కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం కుర్మేడు గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. వింజమూరు, కుర్మేడ్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు. 24గంటల కరెంట్ ఇస్తున్నది ఒక్క తెలంగాణ మాత్రమే నని గుర్తు చేశారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. . కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం పోయి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు కేతావత్ భీల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ దండేకారు లలితాబాయి మోహన్, ఎంపీటీసీ కుంబం శ్వేతాశ్రీశైలం గౌడ్, నాయకులు విద్యాసాగర్ రావు, అండెకారు అశోక్, వెంకటేష్, డి.ప్రసాద్, కిష్టారెడ్డి, నరేందర్‌రావు, శ్రీశైలంతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### వేర్వేరు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి..

చందంపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వేర్వేరు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. బుధవారం గుండ్లపల్లి మండలంలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన సుమారు 30మంది నేనావత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో ముడుదండ్లలో ఎమ్మెల్యేని కలిసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెలేయ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెంకటయ్య, రవి, నక్క శ్రీను, రాజు, కొండల్, అంజయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యానాయక్, మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శంకర్‌నాయక్, కేతావత్ హరిలాల్, మున్నయ్యయాదవ్, ఎర్ర కృష్ణ, కుమార్, నాగార్జున, అభిషేక్‌నాయక్, గోపాల్‌రెడ్డి, మురళీ, నారాయణ రెడ్డి, శ్రీధర్‌రావు, దశరథం యాదగిరి ఉన్నారు.



చందంపేట: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, పక్కన గుత్తా అమిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

## సంక్షేమ పథకాలే గెలుపునకు సోపానాలు

- ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

గుర్రంపోడు, నవంబర్ 8: రాష్ట్రంలో, నాగార్జున సాగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు సోపానాలు అని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అనే ఓ కల అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని తెలిపారు. మండలంలో గత ఉప ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఈ సారి ఎక్కువ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక మోజార్టీతో నోముల భగత్ విజయకేతనం ఎగరవేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, ఎల్ఎన్‌రెడ్డి, మారపాక నరేందర్, అయితగోని కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 8: మూడో సారి సీఎం కేసీఆర్ అధికారం చేపట్టడంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 4, 17వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామలారవీంద్రకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే గ్యాస్‌సిలిండర్ రూ.400కు అందించనున్నట్లు ఆమె వివరించారు. మహిళలకు రూ.3వేలు, ఆసరా పెన్షన్లు రూ.5వేలు, వికలాంగుల పెన్షన్లురూ.6వేలు, రైతుబంధు రూ.16వేలు అందించనున్నట్లు ఆమె చెప్పారు. పట్టణంలో ఇప్పటికే రూ.5కోట్లతో పార్కు పనులు చేపట్టినట్లు తెలిపారు. దేవరకొండలో సీసీ రోడ్లు వేశామని, తాగునీటి సమస్యను సైతం పరిష్కరించినట్లు ఆమె పేర్కొన్నారు. మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతం ఇస్తుందన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేయాలని ఆమె అభ్యర్థించారు. నీల రవికుమార్, కౌన్సిలర్లు మహ్మద్ రైస్, జయప్రకాశ్‌నారాయణ, చిత్రం ప్రదీప్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, జానిబాబా, ఖాదర్‌బాబా, బొడ్డుపల్లి కృష్ణ, జింకల లింగయ్య, జయలక్ష్మి, పాత్లావత్ లక్ష్మణ్, సత్తార్, బాబా, బురాన్ తదితరులున్నారు.



దేవరకొండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి శ్యామలారవీంద్రకుమార్

## ఐదో రోజు నాలుగు నామినేషన్లు

దేవరకొండ, నవంబర్ 8: అసెంబ్లీ నామినేషన్ల పర్వంలో భాగంగా ఐదో రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి నేనావత్ బాలానాయక్ రెండు నామినేషన్లు, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ నుంచి కేతావత్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా కేలావత్ వశ్యలు నామిషన్లు దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు.

### ఐదు నామినేషన్లు

నిడమనూరు, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. నిడమనూరు మండలం వేంపాడుకు చెందిన సిలుముల గోపి, గగ్గెనపల్లివారి గూఢస్త్రణజఖజ చెందిన చిట్టిమల్ల సైదులు, మసున అనిత, కామల్ల జనార్ధన్, గువ్వల సుబ్రహ్మణ్యం స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. వేంపాడుకు చెందిన స్వతం త్ర అభ్యర్థి ఊట విజయ్‌కుమార్ రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. తహసీల్దార్ జంగాలకృష్ణయ్య, సందీప్ కుమార్, రాజిరెడ్డి, వంశీ ఉన్నారు.